క్లుప్తంగా

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. తమ సమస్యలను సీఎంకి తెలియజేయాలని శనివారం వారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా ప్రతినిధులు రామ్మోహన్‌రావు, నారాయణ, శిర్ప హనుమాండ్లు, ప్రసాద్ రావు, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, రాధాకిషన్, పూర్ణచంద్రరావు, భోజరావు, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

పద్మశాలి రాష్ట్ర కమిటీ నేతలకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా పద్మశాలి సంఘం భవనంలో శనివారం పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలో చోటు సాధించిన జిల్లా నేతలకు సన్మానం నిర్వహించారు. రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన పుల్గం హన్మాండ్లు, గౌరవ సలహాదారులుగా నియమితులైన గుజ్జ రాజేశ్వరిలకు జిల్లా మహిళా సంఘం బాధ్యులు సన్మానించారు. ఈసందర్భంగా హన్మాండ్లు, రాజేశ్వరిలు మాట్లాడుతూ.. పద్మశాలీల ఐక్యతకు, సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. సంఘ ప్రతినిధులు గుడ్ల చంద్రబాగ, అమరవిక, దీకొండ యాదగిరి, బిజ్జు దత్తాద్రి, అవదూత దశరథం, గుడ్ల భూమేశ్వర్, గుజ్జేటి వెంకట్ నర్సయ్య, చింతల గంగాదాస్ పాల్గొన్నారు.

ఘనంగా వనం దేవిదాస్ జయంతి



నిజామాబాద్‌నాగారం: జిల్లా పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వనం దేవిదాస్ జయంతిని శనివారం జిల్లా పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవిదాస్ చిత్రపటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. పద్మశాలీల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేసిన దేవిదాస్ సేవలు మరవలేనివని అన్నారు. సంఘ ప్రతినిధులు దీకొండ యాదగిరి, బిజ్జు దత్తాద్రి, పుల్గం హన్మాండ్లు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



నిజామాబాద్‌నాగారం: నగరంలో నేడు(ఆదివారం) జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనానికి మాలలందరూ భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని దళిత నాయకులు బంగారు సాయిలు పిలుపునిచ్చారు.నగరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. నాయకులు కేశపల్లి రవి, సక్కి విజయ్‌కుమార్, రాజ్ కుమార్, సిద్ధం రాజేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి



నిజామాబాద్‌అర్బన్: పెండింగ్ బిల్లులు, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ డిమాండ్ చేశారు. నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. టీపీటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి వై.అశోక్ కుమార్‌ను ఎమ్మెల్సీగా గెలిపించాలని సమావేశంలో తీర్మానం చేశారు. సంఘ ప్రతినిధులు చల్లా సత్యనారాయణ, చందర్, అరవింద్, హలీం, మల్కన్న, మల్లేశం, గంగా ప్రసాద్, నగేష్ పాల్గొన్నారు.

93వేల గృహాల హౌస్‌లిస్టింగ్!

- నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'సమగ్ర సర్వే' షురూ
- మొదటి రోజు వెయ్యి గృహాల్లో సర్వే పూర్తి



నగరంలో సర్వేలో భాగంగా ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లా కేంద్రంలో ప్రారంభమైంది. శనివారం వరకు 93వేల గృహాలకు ఎన్యుమరేటర్లు వెళ్లి స్టిక్కరింగ్ చేశారు. ఎన్యుమరేటర్లకు కావలసిన మెటీరియల్‌ను డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, అడిషనల్ కమిషనర్ శంకర్‌లు అందజేశారు. శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇంటింటి సర్వే కొనసాగింది. తొలిరోజు 1000 గృహాలలో సర్వేను పూర్తిచేసినట్లు డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం నుంచి ఇంటింటి సర్వేను మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, అడిషనల్ కమిషనర్ శంకర్‌లు స్వయంగా పరిశీలించనున్నారు. ఏ రోజు సేకరించిన వివరాలు ఆదేరోజు కంప్యూటర్‌లలో నిక్షిప్తం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

పలు మండలాల్లో సర్వే పరిశీలన..

డిచ్‌పల్లి: మండలంలోని బీబీపూర్ తండాలో నిర్వహిస్తున్న సర్వేను మండల ప్రత్యేక అధికారి యోహాన్, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ ప్రభాకర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఆర్‌ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని తాటిపల్లి, చిన్నవాల్గోట్ గ్రామాల్లో సర్వేను ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి పరిశీలించారు. సర్వేకు వచ్చే అధికారులకు కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డులు, ధరణి పట్టా పాసుపుస్తకాలు, బ్యాంకు పాసు పుస్తకాలు చూయించి సహకరించాలని ఎంపీడీవో తెలిపారు.

మోపాల్: మండలంలో మొదటిరోజు 624 కుటుంబాలను ఎన్యుమరేటర్లు సర్వే చేపట్టారు. మొత్తం 81 మంది ఎన్యుమరేటర్లు, 9 మంది సూపర్‌వైజర్లతోపాటు అంగన్‌వాడీలు, పంచాయతీ సిబ్బంది సర్వేలో భాగస్వాములయ్యారు. మండల ప్రత్యేకాధికారి గోవింద్ రావు, ఎంపీడీఓ రాములు నాయక్, తహసీల్దార్ రామేశ్వర్, ఎంపీవో కిరణ్‌కుమార్ కులాస్‌పూర్, ముదక్‌పల్లి, మోపాల్, తదితర గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఎలాంటి లోపాలు లేకుండా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని వారు ఎన్యుమరేటర్లకు సూచించారు.



బీబీపూర్‌తండాలో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు



తాటిపల్లిలో..



కులాస్‌పూర్‌లో..

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి



మాట్లాడుతున్న మేయర్ దండు నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని అంధుల వనరుల కేంద్రంలో శనివారం మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైసెస్ ఆధ్వర్యంలో 'మహిళ సాధికారత– మహిళ ప్రాముఖ్యత'పై మహిళ సెక్స్ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఆర్థిక పురోగతి బాగుంటుందన్నారు. మహిళ సెక్స్ వర్కర్ల సమస్యలు, వారు ఆర్థిక పురోగతి ఇతర విషయాలను మేయర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తమ వంతు బాధ్యతగా మహిళలకు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, గాంధీ ఆస్పత్రి సిబ్బంది మల్లికార్జున్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి



జక్రాన్‌పల్లిలో గాలికుంటు టీకాల శిబిరాన్ని తనిఖీ చేస్తున్న రాష్ట్ర పర్యవేక్షణ అధికారి స్వామిరెడ్డి

జక్రాన్‌పల్లి: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని పశుసంవర్ధక రాష్ట్ర పర్యవేక్షణ అధికారి స్వామిరెడ్డి పాడిరైతులకు సూచించారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. పశుసంవర్ధక శాఖకు చెందిన రికార్డులను పరిశీలించారు. సిబ్బందిని పలు విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయ సంచాలకులు గంగాధరయ్య, బస్వారెడ్డి, కిరణ్ దేశపాండే, మండల పశువైద్య అధికారి ఆశ్రిత, జూనియర్ పశు వైద్యాధికారి శశికళ, పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, పాడి రైతులు పాల్గొన్నారు.

బాలోత్సవానికి తరలిరావాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

డిచ్‌పల్లి: మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో ఈనెల 12, 13 తేదీల్లో నిర్వహించే బాలోత్సవ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. డిచ్‌పల్లిలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ జిజ్ఞాసను పెంచుకోవడానికి, సృజనాత్మకతను వెలికితీయడానికి బాలోత్సవ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థులను స్వచ్ఛందంగా బాలోత్సవ కార్యక్రమానికి పంపించాలని కోరారు. నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, రాకేష్ పాల్గొన్నారు .

సంక్షిప్తం

గడుగు గంగాధర్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని దుబ్బ హింగుళాంబికా ఆలయానికి విచ్చేసిన రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, సన్మానించారు. అర్చకులు ప్రసాదాలు అందజేశారు.

నేటి నుంచి గురుకుల పాఠశాలల సందర్శన



నిజామాబాద్‌అర్బన్: బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో నేటి(ఆదివారం) నుంచి నాలుగు రోజుల పాటు జిల్లాలో ప్రతి గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బీఆర్‌ఎస్ నాయకుడు అభిలాష్ రెడ్డి అన్నారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి గురుకుల పాఠశాలను పర్యవేక్షణ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రశాంత్, కునాల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్ సిటీ: మహారాష్ట్రలోని వరోరా అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కో–ఆర్డినేటర్‌గా నగరానికి చెందిన కాపర్కర్ ఘన్‌రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ కార్యాలయం నుంచి నియామక పత్రం విడుదలచేశారు. ఈసందర్భంగా పార్టీ అగ్రనేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అందజేత



బోధన్‌టౌన్: పట్టణంలో గతంలో ఫోన్లను పోగొట్టుకున్న పలువురు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ఐదుగురి ఫోన్లను రికవరీ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం సదరు బాధితులకు సీఐ వెంకట నారాయణ ఫోన్లను అందజేశారు.

ఆధ్యాత్మికం

స్వయం ప్రకాశ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని పెద్దబజార్‌లోగల స్వయం ప్రకాశ ఆశ్రమంలో శనివారం నాగేంద్ర సరస్వతి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. రాజేశ్వర్‌యాదవ్, నాగేశ్వర్‌యాదవ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జెండా బాలాజీ ఆలయంలో కార్తీక పూజలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో శనివారం అష్టమి సందర్భంగా భక్తులు కార్తీక దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వేణు దంపతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం బీసీటీయూ నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి నసీం సు ల్తానా అన్నారు. ఆర్మూర్‌లోని కస్తూర్బా గాంధీ బా లికల విద్యాలయంలో శనివారం న్యాయ దినోత్సవంలో బాగంగా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.జడ్జి మా ట్లాడుతూ.. విద్యార్థులు తామనుకున్న లక్ష్యం కో సం నిరంతరం పాటుపడాలని సూచించారు. పలు చట్టాలను వివరించారు. ప్రిన్సిపాల్ గంగామణి, న్యాయవాదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

ఆర్మూర్‌టౌన్/పెర్కిట్: ఆర్మూర్‌లోని బాలికల వసతి గృహంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా న్యాయవాది ఆనంద్ న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. లయన్స్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణగౌడ్, సభ్యులు చిన్న రవికుమార్, ద్యాగ ఉదయ్, శశిధర్ రెడ్డి, గుర్రం విజయ్‌నంద్, హాస్టల్ వార్డెన్ జయశీల, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి చిత్రం

ఫుట్‌పాత్‌కు మరమ్మతులు చేపట్టరూ..

నగరంలోని పూలాంగ్ బ్రిడ్జిపై ఉన్న ఫుట్‌పాత్ అధ్వానంగా మారింది. ఫుట్‌పాత్‌పై వేసిన టైల్స్ ధ్వంసం కావడంతోపాటు కొందరు ఎత్తుకెళుతున్నారని స్థానికులు వాపోతున్నారు. దీంతో ఫుట్‌పాత్‌పై నడవడానికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



పూలాంగ్ బ్రిడ్జిపై ధ్వంసమైన ఫుట్‌పాత్

గోవులను పూజించే గొప్ప సంస్కృతి మనదే..

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నగరంలో గోమాతకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: సకల దేవతలకు నిలయమైన గోవులను పూజించే గొప్ప సంస్కృతి కేవలం మన హిందూధర్మం, భారతదేశంలోనే ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని గోపాల్‌బాగ్ గోశాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం గోపాష్టమి మహోత్సవం నిర్వహించారు.ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. గోవులను పెంచే బాధ్యత, రక్షించుకోవాల్సిన ఆవశ్యకత హిందువులుగా మనందరిపై ఉందన్నారు. ఆవులకు ప్రమాదాలు, అనారోగ్యానికి గురైన సమయంలో పశు ఆస్పత్రికి తరలించేందుకు అవసరమైన వాహన సర్వీస్‌ను ఉచితంగా తన ట్రస్ట్ ద్వారా అందిస్తానని హామీనిచ్చారు. అనంతరం గోమాతకు పూజ కార్యక్రమాలు నిర్వహించి, అన్నదానం ఏర్పాటు చేశా రు. అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, గోపాల్‌బాగ్ గోశాల కమిటీ అధ్యక్షుడు కోలా రామ్, కార్యదర్శి మాస్టర్ శంకర్, కమల్ కిషోర్ ఇనానీ, కోశాధికారి ధన్‌పాల్ శ్రీనివాస్, ట్రస్టీ కైలాస్ బోయంకర్, వడ్డి మోహన్ రెడ్డి, మోటూరి దయానంద్ గుప్త పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: నగరంలోని పలు ప్రాంతాలలో శనివారం విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రేబ్బ ఆనంద్, జిల్లా సహకార్యదర్శి ధాత్రిక రమేష్, నికేష్, సుధీర్, కసబ్ గల్లి నరేష్, స్వామినాథ్, ప్రణయ్ ఉన్నారు. అలాగే గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో పెద్దరాంమందిర్ గోశాలలో గోపూజ చేశారు. సమితి అధ్యక్షుడు తొడుపునూరి రామ్మోహన్, కోశాధికారి అర్వపల్లి బాలశేఖర్, వ్యాస్, రాజశేఖర్, దయాకర్, సతీష్, నగేష్, కొటిక శంకర్, అమర్, బాలకృష్ణ ఉన్నారు.



గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో..



విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో..

ఘనంగా టాలెంట్ షో



నృత్యం చేస్తున్న విద్యార్థులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని విజయ్ పాఠశాలలో శనివారం పాఠశాల 44వ టాలెంట్ షో ఘనంగా నిర్వమించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వీసీ సూర్య ధనుంజయ, తెలుగు సినిమా ఇండస్ట్రీ పాటల రచయిత, సింగర్ మిట్టపల్లి సురేందర్, విజయ్ విద్యా సంస్థల కార్యదర్శి అమృతలత హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మంచి అనుభూతి లభిస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్ణయించుకొని ముందుకు సాగాలన్నారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు. ముఖ్య అతిథులను సత్కరించారు. పాఠశాల నిర్వాహకులు రమాదేవి, లలిత దేవి, విజయ భారతి, విజయలక్ష్మి, మధు, కరస్పాండెంట్ ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ విజేత పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	73,815		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	90	120	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	వాముగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 క(తెలుగు)- 4.30 10.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30
స్క్రీన్-3	అమరన్ -10.30, 4.20,7.30,10.30 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ -12.00,6.45, 10.15 క(తెలుగు)-3.30
స్క్రీన్-2	అమరన్(తెలుగు)-10.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-10.50 భూల్ భులయ్యా (హిందీ)-2.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45 క(తెలుగు)-10.45
స్క్రీన్-4	భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)